**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 09.07.2024** **సమయం: 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పర్యటిస్తున్నారు. పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.
2. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రంగాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ధర్నా చౌక్ వద్ద బీజేపీ మహిళా మోర్చా దీక్ష నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో కాంగ్రెస్ జాతీయ నేతలు సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.
3. రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుందని BRS ఆరోపించింది.
4. రాష్ట్రంలో నేటి నుంచి మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM REVANTH :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిం చనున్నారు. మహబూబ్ న గర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా అధికారులు , ప్రజా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. అసంపూర్తిగా ఉన్న పాత ప్రాజెక్టులతో సహా ఇటీవలే మొదలై పూర్తికాని పాలమూరు-రంగారెడ్డి, తుమ్మిళ్ల, గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. **(STRINGER MBNR)**

**BJP MAHILA MORCHA:** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని BJP మహిళా మోర్చా డిమాండు చేసింది. హైదరాబాద్ ధర్నా చౌక్

వద్ద నిర్వహించిన నిరశన ప్రదర్శనలో కేంద్ర బొగ్గు గనులు , రాష్ట్ర BJP అధ్యక్షులు G కిషన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మహిళలు , మైనారిటీలు, రైతులు, యువత కు పలు హామీలిచ్చినా... వేటినీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన మాటలు ఎందుకు నెరవేరలేదో ఆ పార్టీ అగ్ర నేతలు రాహులు గాంధీ , సోనియా గాంధీ చెప్పాలని డిమాండు చేశారు. ఇంతవరకు ప్రభుత్వం ప్రతి మహిళకు 20 వేల రూపాయిలు బాకీ పడ్డారని అన్నారు. అంతకు ముందు , BJP మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి మాట్లాడుతూ , మహిళలకిచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి సహా పలువురు నాయకులు హాజరయ్యారు. పార్టీ మహిళామోర్చా నాయకులు , ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**(MSL)**

**BRS- DEVIATIONS:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘునలకు పాల్పడుతున్నదని BRS ఆరోపించింది. గతంలో ఫిరాయింపుల వ్యతిరేక చట్టం తీసుకువచ్చిన కాంగ్రెసు పార్టీ ప్రస్తుతం వలసలను ప్రోత్సహిస్తోందని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకుడు హరీష్ రావు , పార్టీ పార్లమెంటరీ నాయకుడు సురేశ్ రెడ్డితో కలసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని , ఇంతవరకు ఒక్క హామీని అమలుచేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన ఆరు హ్యామిలను మరచిపోయి , ఆరుగురు శాసనసభ్యులు , ఆరుగురు శాసనమండలి సభ్యులను చేర్చుకొని , రాజ్యాంగ ఉల్లంఘునలకు పాల్పడిందని ఆరోపించారు. **(MSL)**

**BHADRADRI KOTHAGUDEM :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లలోని సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ ను ఈరోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ములకలపల్లి మండల పూసు గూడెం గ్రామంలోని పంప్ హౌస్ నిర్మాణాలను కూడా పరిశీలించారు. నిర్ధిష్ట కాల వ్యవధిలో పనులు జరగాల్సి ఉందని అధికారులకు సూచించారు**. (PTC)**

**NLG – TRANSGENDERS :** రాష్ట్రంలోని ట్రాన్స్ జెండర్లను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను సైతం అప్పజెప్తామని మంత్రి తెలిపారు . ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడం కోసం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ఎస్వీజీ రెడ్డి సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో హోటల్ లు ఏర్పాటు చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. వివిధ వృత్తుల్లో శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్స్ కు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మంత్రి వెంకట్ రెడ్డి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. **(PTC)**

**JANAGAMA :** బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సూర్యప్రకాష్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా దేవరుప్పుల, జనగామలోని పలు వ్యాపార వాణిజ్య షాపులను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దుకాణాలు, ఇటుక బట్టీలు , ఇతర కర్మాగారాలలో బాలలను పనిలో పెట్టుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పనికి పంపవద్దన్నారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. **(PTC)**

**BALKAMPETA ELLAMMA :** హైదరాబాద్ లోని బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో అంగరంగా వైభవంగా జరుగుతున్న కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ , నగర మేయర్ విజయలక్ష్మి , పలువురు ఉన్నతాధికారులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కళ్యాణానికి మంగళ ద్రవ్యములు , పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగా , పెద్ద సంఖ్యలో హాజరవుతున్న భక్తుల కోసం అధికారులు త్రాగునీరు , పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. **(MSL)**

**KTR PRESS NOTE :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేసే యోచనలో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి లేక ఇప్పటికే పది మందికి పైగా నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన

వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మాని నేతన్నలు , చేనేతలకు ఉపాధి కల్పించాలని ఒక ప్రకటనలో కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలు , చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని అమలు జరిపింద ని గుర్తు చేశారు. ఏటా సుమారు 350 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు జరపడం వల్ల చేనేత కార్మికులకు ఉపాధి కల్పిచామన్నారు. **(MSL)**

**TS RAINS :** రాష్ట్రంలో ఈరోజు నుంచి మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు జనగామ, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.**(PN)**

**WARANGAL RAINS :** వరంగల్ జిల్లాలో వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ... అత్యవస సేవల కోసం కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. వర్షాల కారణంగా తలెత్తిన ఇబ్బందులపై ఏవైనా ఫిర్యాదులుంటే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3434 , మొబైల్ నంబర్ 9154252936 కు తెలియచేయాలని జిల్లా ప్రజలకు సూచించారు. విపత్తు నిర్వహణ వ్యవస్థ సహాయక చర్యల కోసం సర్వసన్నద్ధమైందని పేర్కొన్నారు.**(PTC)**

**TS INFLOWS :** ఎగువన కురుస్తున్న వర్షాలతో గోదావరి పరివాహక ప్రాజెక్టుల్లోకి వరద కొనసాగుతోంది. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులోకి 3,819 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుత నీటి మట్టం 680.1 అడుగులుగా ఉంది. మరో వైపు SRSPకి 3,414 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతుండగా, ప్రస్తుత నీటి మట్టం 1061.5 అడుగులుగా ఉంది. ప్రాణహిత నుంచి మేడిగడ్డకు 23,600 క్యుసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా .. వచ్చిన నీటిని కిందికి వదిలేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. **(DESK)**

**SIRCILLA :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 248 పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని 511 పాఠశాలలకు గాను 283 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మౌలిక వసతులు కల్పించే పనులు చేపట్టామని వెల్లడించారు. మరో 35 పాఠశాలల్లో

పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే ఒక జత యూనిఫాం పంపిణీ చేశామని, రెండవ జత త్వరలోనే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.**(PTC)**

**BREST RECONSTRUCTION :** మహిళలకు బ్రెస్ట్ రీ కన్ స్ట్రక్షన్ టెక్నాలజీ ఉస్మానియా ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ తెలియచేశారు. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ బాధితులకు , పుట్టుకతోనే రొమ్ము పరిమాణంలో తేడా ఉన్నవారికి , రొమ్ము అసాధారణ పరిమాణంలో ఉన్నప్పుడు సర్జరీ చేస్తారని తెలిపారు. ఒక్కోసారి క్యాన్సర్ బాధితులకు రొమ్మును పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని, అలాంటప్పుడు వారికి కృత్రిమ రొమ్మును అమరుస్తారని తెలియచేశారు. **(DESK)**

**KAMAREDDY :** కామారెడ్డి జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 17 లక్షల 88 వేల మొక్కలను వనమహోత్సవ కార్యక్రమంలో నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. శాఖల వారిగా ఇచ్చిన టార్గెట్ ను తప్పకుండా పూర్తి చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల వసతి గృహాల్లో మొక్కలు నాటించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ సైతం ఆకర్షనీయంగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. **(PTC)**